


# ఆత్మాహుతి దళం

కొమ్మూరి రవికిరణ్

**సదానందశర్మ గారింట్లో ఆత్మాహుతిదళం:**
**భగ్గుమన్న ఈ వార్త నిమిషాల్లో పాకిపోయింది. పిడుగులాంటి ఆ వార్తకి ఆ వీధే కాదు, ఊరు మొత్తం ఉలిక్కిపడింది, భయపడింది, వణికిపోయింది.**
**మంచికి మారుపేరు, సమాజ సేవకుడు, నిస్వార్థ నిరాడంబర జీవి అయిన సదానందశర్మగారు సీనియర్ సిటిజన్‌గా ఆ ఊరిలో అందరికీ సుపరిచితుడే. ఆయన దగ్గర చదువుకున్న ఎంతోమంది ఈ రోజు సమాజంలో మంచి హోదాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారు.**
**కానీయిప్పుడు సదానందశర్మగారు లేరు. ఆయన మరణించి మూడు నెలలయ్యింది. ఇప్పుడు ఆయనింట్లో ఆత్మాహుతి దళం తిష్ఠ వేశారన్న వార్త... గాలికన్నా వేగంగా ప్రయాణించింది.**

తండోపతండాలుగా జనం సదానందశర్మగారింటికి దూరంగా నిలబడి ఆసక్తిగా, టెన్షన్‌గా, భయభ్రాంతులై చూడసాగారు.

ప్రెస్ వాళ్ళు, టివి మీడియా కెమెరాలతో సిద్ధంగా వున్నారు. సదానందశర్మ ఇంటి ముందు నాలుగు పోలీసు జీపులు, వ్యాను ఆగివున్నాయి. లోపలికి వెళ్ళిన పోలీసుల బృందం యింకా బయటకు రాలేదు.

బయట నిలబడ్డ జనంలో ఉత్కంఠ పెరిగిపోయింది.

***

ఇల్లంతా అంగుళం, అంగుళం సోదా చేసిన పోలీసులు హాల్లోకి వచ్చి సర్కిల్ యిన్‌స్పెక్టర్‌తో చెప్పారు ''అంతా వెతికాంసార్. ఏమీ దొరకలేదు.''

సి.ఐ అయోమయంగా చూశాడు. అతనికెదురుగా నలుగురు మగవాళ్ళు, ముగ్గురు ఆడవాళ్ళున్నారు. వాళ్ళు సదానందశర్మగారి కొడుకులు, కోడళ్ళు.

సుడిగాలిలా ఒక్కసారిగా లోపలికి దూసుకువచ్చి చకచకా యిల్లంతా వెదుకుతూ, అడ్డొచ్చిన సదానందశర్మగారి కుటుంబ సభ్యుల్ని ప్రక్కకి నెట్టి, తమ పని తాము చేసుకుపోతున్న వాళ్ళని చూసి నిరుత్తరులయిపోయారు. చలనం లేనట్టుగా నిలబడిపోయారు.

ఏం జరుగుతోందో వాళ్ళకి అర్థంకాక అయోమయంగా చూడసాగారు.

ఆధారాలేవీ దొరకకపోయేసరికి, సి.ఐకి కూడా వెంటనే ఏం చెయ్యాలో అర్థం కాలేదు.

నిమిషం నిశ్శబ్దం తర్వాత ముందుగా తేరుకుంది ధనుంజయరావు. అతను సదానందశర్మగారి పెద్ద కొడుకు.

''ఏం... ఏం... జరిగింది సార్?'' అన్నాడు తడబాటుగా.

సి.ఐ అతని ప్రశ్నకి సమాధానం చెప్పకుండా ''ఎవరు మీరు? ఏం చేస్తుంటారు?'' అడిగాడు నిర్లక్ష్యంగా, కటు

వుగా, సూటిగా...

బింకంగా ధనుంజయరావు తన పేరు చెప్పి ''నేను సదానందశర్మగారి పెద్ద కొడుకుని హైదరాబాద్‌లో చార్టెడ్ ఎకౌంటెంట్‌గా ప్రాక్టీసు చేస్తున్నాను. ఇతను నా పెద్ద తమ్ముడు కృష్ణ ప్రసాద్, వైజాగ్‌లో బ్యాంక్ ఆఫీస రుగా పని చేస్తున్నాడు. అతను నా చిన్న తమ్ముడు విద్యాసాగర్ హైదరాబాద్‌లోనే కాలేజి ప్రిన్సిపాల్‌గా చేస్తున్నాడు. వాడు నా ఆఖరి తమ్ముడు బాలాజీ మద్రాసులో వుంటున్నాడు సాఫ్ట్‌వేర్ యింజనీర్.''

ఆడవాళ్ళని చూపించి ''యీ ముగ్గురూ నా తమ్ముళ్ళ భార్యలు'' అని ఆగి ''ఏం జరిగింది యిన్‌స్పె క్టర్... ఎందుకివన్నీ అడుగుతున్నారు? అసలేమిటి దంతా?'' అని అడిగాడు.

సి.ఐ. ఏం మాట్లాడకుండా తలపంకించి రెండు సార్లు అటు ఇటు తిరుగుతూ కోపంతో పెదవి కొరు క్కున్నాడు.

సదానందశర్మ కుటుంబ సభ్యులు ఏం జరుగు తోందో అర్థంకాక ఆందోళనగా చూస్తున్నారు.

సి.ఐ పచార్లు ఆపి సడన్‌గా అడిగాడు ''మీ కెవర యినా శత్రువులున్నారా?''

తెల్లముఖం వేసుకుని ఒకరినొకరు చూసుకోసా గారు ఆ నలుగురు కొడుకులు.

''చెప్పండి?'' అన్నాడు సి.ఐ

''లేరా...'' అని ఆలోచనలో పడ్డాడు యిన్‌స్పెక్టర్.

''దయచేసి విషయం చెప్పండి యిన్‌స్పెక్టర్?'' లో గొంతుకతో అడిగాడు విద్యాసాగర్.

''ఊ....'' అని వాళ్ళవైపు తిరిగి ''మీ అందరి మీద పోలీస్ రిపోర్ట్ వుంది.''

కొయ్యబారిపోయారు సదానంద శర్మ కుటుంబ సభ్యులు.

''మా... మా... మీద పోలీస్ రిపోర్టా? ఎవరి చ్చారు? ఏమనిచ్చారు?''

''కంగారుపడకుండా వినండి. రిపోర్టులో మీ అందరి పేర్లు వున్నాయి. మీరందరూ ఆత్మాహుతి దళం వాళ్ళని యిక్కడ సంఘవిద్రోహక కార్యక్ర మాలు, చర్చలు, కుట్రలు జరుగుతున్నాయని మీ మీద రిపోర్టు యిచ్చారు.''

''ఆత్మాహుతా... విద్రోహక చర్యలా...'' నోళ్ళు వెళ్ళబెట్టారు. ఆడవాళ్ళకయితే భయంతో చెమటలు పట్టాయి.

సి.ఐ అన్నాడు ''ష్యూర్... మీ మీదే యిచ్చారు. అందుకే వచ్చాం. రిపోర్టుతో పాటు మా కన్నా ముందే మీడియాకి న్యూస్ అందించాడు. అందుకే బయట జనం.''

అవమానంగా అనిపించింది వాళ్ళకి. ఉన్నట్టుండి ఆవేశం కట్టలు తెంచుకుంది.

''ఎవరు... ఎవరు... యిచ్చారు యిన్‌స్పెక్టర్ కంప్లైంట్?'' విపరీతమైన కోపంతో అడిగాడు ధనుం జయరావు.

''రిపోర్టు యిచ్చింది యిప్పుడు మామూలు వ్యక్తే. కానీ, ఒకప్పుడు చాలా బాధ్యత గల ఉద్యోగం చేసిన వాడు. అందుకే యిలా... కేవలం రిపోర్టే యిచ్చాడు. అదే రిటన్‌గా కంప్లైంట్ యిచ్చివుంటే...''

''మా మీద యింత అవమానపరుస్తూ రిపోర్టు యిచ్చింది ఎవరండీ?'' సాధ్యమైనంతగా తమాయిం చుకుంటూ అడిగాడు విద్యాసాగర్.

''అతనో రిటైర్డ్ ఆర్మీ ఆఫీసర్. అతనుండేది ఎక్కడో కాదు మీ పక్కింట్లోనే''

''పక్కింట్లోనా?...'' ఇంకా షాకింగా అడిగాడు ధనుంజయ్.

''మనమెప్పుడూ కనీసం అతన్ని చూడనన్నా చూడలేదే?.....'' అన్నాడు కృష్ణప్రసాద్ ఆలోచిస్తూ.


''అదే అన్నయ్యా... రోజూ ప్రొద్దున్నే రెండు పెద్ద పెద్ద కుక్కల్ని వెంటేసుకుని వాకింగ్‌కి వెళ్తుంటాడు. ఒకటి రెండుసార్లు చూశాను.'' అన్నాడు బాలాజి.

అందరి ముఖాలు కోపంతో జేవురించాయి.

సి.ఐ ముఖం కూడా అవమానంతో ఎర్రబడింది. పైకే అన్నాడు ''అర్థంలేని, ఆధారాల్లేని రిపోర్టు యిచ్చి మిమ్మల్నే కాదు మమ్మల్ని ఫూల్స్ చేసి, జనాన్ని కూడా భయపెట్టాడు. పోలీసంటే ఏమనుకుంటు న్నాడో చూపిస్తా...'' అంటూ వేగంగా కదలబో యాడు. వెనకాలే పోలీసులు....

''ఆగండి యిన్‌స్పెక్టర్'' అన్నాడు ధనుంజయరావు.

సి.ఐతో పాటు అందరూ ఆగిపోయారు.




''రిపోర్టిచ్చినతన్ని వదిలెయ్యండి ఏ చర్యా మీరు తీసుకోవద్దు''

సి.ఐతో పాటు సదానందశర్మ గారి మిగతా కొడు కులు ఆశ్చర్యంగా విస్మయంగా చూశారు ధనుంజ యరావు వైపు.

''ఏమంటున్నారు మీరు?''

ధనుంజయరావు ముఖం చాలా ప్రశాంతంగా వుంది.

''అవును యిన్‌స్పెక్టర్.... మీరు సరిగ్గానే విన్నారు.'' అన్నాడు ధనుంజయరావు గంభీరంగా.

''కానీ...''

''అతని విషయం మా కొదిలెయ్యండి''

సి.ఐ అతన్ని పరీక్షగా చూశాడు. ఆవేశాన్ని ఎంతో బలవంతంగా ఆపుకుంటున్నట్టు అనిపించింది.

''దయచేసి బయటి జనానికి విషయం క్లియర్‌గా చెప్పి పంపించెయ్యండి'' అన్నాడు ధనుంజయరావు.

***

''పోస్టు''

వెంటనే పెద్దగా కుక్క అరుపు. అరుపు వినగానే తలుపు తీసుకుని బయటకు వచ్చాడు రిటైర్డు ఆర్మీ ఆఫీసర్ లక్ష్మీకాంత్.

యజమానిని చూడగానే బయట స్థంభానికి కట్టేసి వున్న అల్సేషియన్ డాగ్ మరింత విజృంభించ బోయింది.

దాన్ని సమీపించి ఆప్యాయంగా తలనిమిరి ''సీజర్.... కూల్... కూల్...'' అన్నాడు లక్ష్మీకాంత్.

మూలుగుతూ రెండుకాళ్ళు ముడుచుకుని కూర్చుండిపోయింది సీజర్.

లక్ష్మీకాంత్ మెచ్చుకోలుగా ''గుడ్...'' అని బయట గేటుదగ్గరకు నడిచాడు.

''మీకు రిజిష్టర్ పోస్ట్ వచ్చింది సార్'' అన్నాడు పోస్ట్‌మాన్.

లక్ష్మీకాంత్ కవరు అందుకుని సంతకం పెట్టి ఇంట్లోకి వచ్చి కూర్చుని కవరు విప్పాడు.

అది లాయర్ దగ్గర్నుంచి నోటీసు.

తమ క్లయింట్స్ అయిన ధనుంజయరావు, కృష్ణప్ర సాద్, విద్యాసాగర్, బాలాజీ. సమాజంలో ఉన్నత హోదాల్లో వున్న వాళ్ళు సరి అయిన కారణం లేకుండా నిరాధారమైన ఆరోపణతో వాళ్ళని డీ ఫేమ్ చేసినం దుకు, లక్ష్మీకాంత్‌పై పరువు నష్టం దావా వేస్తున్నట్టు, సివిల్ మరియు క్రిమినల్ కేసులు పెట్టినట్టు ఆ లెటరు లోని సారాంశం.

మొత్తం చదివాడు లక్ష్మీకాంత్ అతని ముఖంలో ఎలాంటి ఫీలింగ్స్‌లేవు. నెమ్మదిగా బయటకు వచ్చి ప్రక్కనే వున్న సదానందశర్మ గారింటి వైపు చూశాడు. అతని పెదవుల మీద చిరునవ్వు ఉదయించింది.

***

కోర్టు.

కోర్టు హాలంతా జనంతో నిండిపోయింది. హాలులో జనంతో పాటు లాయర్లు కూడా చర్చించు కుంటున్నారు.

అందరూ కొంచెం విడిగా నిలబడ్డ లక్ష్మీకాంత్ వైపు, యివతలగా నిలబడిన సదానందశర్మగారి కుటుంబ సభ్యుల కేసి మార్చి మార్చి చూస్తున్నారు.

ధనుంజయరావు అతని సోదరులు ఎదురుగా

కనబడుతున్న లక్ష్మీకాంత్‌ని క్రౌర్యంగా ఉరిమి ఉరిమి చూస్తున్నారు.

వాళ్ళకి లక్ష్మీకాంత్‌పై పరువు నష్టం దావా పంతం కోసం, ప్రతీకార చర్యగా వేశారు గాని, యిలా అందరి ముందు నుంచోవడం అవమానంగా అనిపిస్తోంది.

లక్ష్మీకాంత్ మాత్రం దర్పంతో, చాలా కులాసాగా జరిగే తతంగాన్ని చూసే ప్రేక్షకుడిలా వున్నాడు. కాని, అతనిలో ఎటువంటి ఆందోళనా, కలవరపాటు కనబడలేదు.

అది చూసి యింకా భగ్గుమన్నట్టు చూశారు ధనుంజయరావు, అతని సోదరులు.

ఉన్నట్టుండి నిశ్శబ్దం వ్యాపించిందక్కడ.

లక్ష్మీకాంత్ తలెత్తి చూశాడు. జడ్జిగారు లోపలికి వస్తున్నారు. హాల్లో వున్న అందరూ లేచి నిలబడ్డారు.

జడ్జిగారు ఒకసారి అందరి వైపు ఒకసారి చూసి తన ఆసనంలో కూర్చున్నాడు.

అందరూ మళ్ళీ కూర్చున్న తర్వాత బెంచి క్లర్క్ లేచి కేసు వివరాలు చెప్పి, సదానందశర్మగారి కొడుకుల తరుపున లాయరు నీలకంఠంతో అందర్నీ ప్రవేశ పెట్టమన్నాడు.

లక్ష్మీకాంత్ బోనులో నిలబడ్డ తర్వాత లాయరు నీలకంఠం లక్ష్మీకాంత్‌ని సమీపించి "మీ ఎదురుగా వున్న నా క్లయింట్స్ సమాజంలో గౌరవంగా బ్రతుకుతున్నారు. చాలా మర్యాదగల కుటుంబంనుంచి

## బాలుడి దుస్సాహసం



ముందు మామూలు కారు, వెనక పోలీసుల కారు హారన్ కొడుతూ... రయ్.... మంటూ హైవే మీద పరుగులు తీస్తున్నాయి. ముందు కారు గంటకి 100 మైళ్ళ స్పీడుతో దూసుకుపోతోంది. పోలీసుల కారు కూడా అంతే వేగంగా పరుగులుదీస్తోంది. ఆ కారులో ఎవరు ఉన్నారో... దాన్ని పోలీసులు ఎందుకు వెంబడిస్తున్నారో ఎవరికీ అంతుపట్టలేదు. చివరికి పోలీసులకు కూడా ఆ కారులో ఉన్న వ్యక్తి ఎవరో, ఎందుకంత స్పీడుగా దూసుకుపోతున్నాడో అర్థం కాలేదు. కానీ అతి వేగంగా ప్రయాణిస్తున్న ఆ కారుని అడ్డుకోవాలన్న ఉద్దేశ్యంతో వెంబండించడం మొదలుపెట్టారు. చివరికి ఓ 50 మైళ్ళు ఈ విధంగా ప్రయాణించిన తరువాత ఆకారును పట్టుకోగలిగారు. ఇంతకీ ఆ కారులో ఉన్న వ్యక్తిని చూసి పోలీసులు నోరెళ్లబెట్టారు. పోలీసులను ఇంత హైరానా పెట్టి, పరుగులు తీయించింది.... ఓ పదకొండేళ్ల చిన్నారి. ఆ పిల్లవాడు సరదాగా కారు తీసుకొని బయలుదేరాడు. స్పీడుగా వెళ్ళడంలో ఉన్న ఆనందాన్ని అనుభవిస్తూ కారుని పరుగులు తీయించాడు. నిబంధనలకు వ్యతిరేకంగా వేగంగా డ్రైవ్ చేసిన ఆ చిన్నారిని పోలీసులు అరెస్ట్ చేశారు.

వచ్చిన వాళ్ళు. అలాంటి వాళ్ళమీద ఏమీ ఆధారాలు లేని పెద్ద నిందారోపణలు వేసి సంఘంలో తలెత్తుకు తిరగలేనంత అభియోగం మోపి వారిని కించపరిచారు. మీరు చేసిన ఆరోపణలు రుజువు కాకపోతే దాని పర్యవసానంగా మీరు ఎంత పెద్ద నష్టాన్ని చెల్లించాల్సి వస్తుందో తెలుసా?"

లక్ష్మీకాంత్ తడుముకోకుండా చెప్పాడు "తెలుసు. ఆర్థికంగా పెద్ద మొత్తం చెల్లించడంతో పాటు శిక్షకూడా అనుభవించాల్సి వస్తుందనీ తెలుసు."

"మీ తరపున వాదించడానికి లాయరు అక్కర్లేదని అన్నారా?" అడిగాడు జడ్జి.

లక్ష్మీకాంత్ జడ్జి వైపు తిరిగి వినయంగా "అవును సార్. ఈ కేసులో నా తరుపున నేనే వాదించుకుందామని అనుకుంటున్నాను."

అంగీకరించాడు జడ్జి.

లక్ష్మీకాంత్ మళ్లీ జడ్జితో అన్నాడు "నాదో రిక్వెస్టు సార్"

చెప్పమన్నట్టు చూశాడు జడ్జి.

"ఈ లాయరు గారు చెప్పినట్టు సదానందశర్మగారి కుమారులయిన ఈ నలుగురూ వాళ్ళ వాళ్ళ వృత్తుల్లో బిజీగా వుండేవాళ్ళు. ఈ కేసు కోసం పదే పదే వాయిదాల పేరుతో తిప్పడం, వాళ్ళని శ్రమ పెట్టడం నాకిష్టం లేదు. కేసు సాధ్యమైనంత త్వరగా ముగించమని కోరుకుంటున్నాను." అన్నాడు అభ్యర్థనగా.

ఆ మాటతో సదానందశర్మగారి కొడుకులతో సహ అందరూ విస్తుబోయారు.

నీలకంఠం నవ్వుతూ వెటకారంగా "మీకు అంత సోషల్ రెస్పాన్సిబిలిటీ వుంటే, కేసు తొందరగా ముగించాలని కోరుకుంటే మీరు మీ తప్పుని ఒప్పుకోవాల్సి వస్తుంది." అన్నాడు.

"ఒప్పుకుంటాను" వెంటనే అన్నాడు లక్ష్మీకాంత్.

మరొక్కసారి కోర్టు హాలంతా వులిక్కిపడింది. అందరూ లక్ష్మీకాంత్‌ని పిచ్చివాడ్ని చూసినట్టు చూశారు.

నీలకంఠం కూడా అలాగే చూసి "అలాంటప్పుడు నా క్లయింట్స్‌ని ఏ మీడియా ముందు వాళ్ళని డీఫేమ్ చేశారో, అదే మీడియా ముందు మీ తప్పుని ఒప్పుకోవాల్సింది. ఇంత మాత్రానికి...?"

లక్ష్మీకాంత్ ఏదో మాట్లాడబోయాడు.

నీలకంఠం అతన్ని మాట్లాడనివ్వకుండా "ఎంతో బాధ్యతగల ఉద్యోగం చేశారు. తప్పుని తెలిసినప్పుడు వాళ్ళని యింత అల్లరి పెట్టి అసాంఘిక చర్యలు జరుగుతున్నాయని అన్ పాపులర్ చెయ్యాల్సిన అవసరమేమిటి?"

లక్ష్మీకాంత్ మాట్లాడలేదు.

కోపంగా అడిగాడు నీలకంఠం "ఏమిటి మీ వుద్దేశ్యం? ఇష్టం వచ్చినట్టు రిపోర్టు యిచ్చి వాళ్ళు మానసికంగా బాధపడుతుంటే చోద్యం చూద్దామనుకుంటున్నారా? లేక చట్టంతో ఆటలాడాలనుకుంటున్నారా?"

లక్ష్మీకాంత్ చిన్నగా నవ్వి "మీరే అన్నారుగా సోషల్ రెస్పాన్సిబిలిటి, సామాజిక బాధ్యత అని." ఆ మాట అక్కడ కూర్చున్నవాళ్ళకి అర్థం కాలేదు.

నీలకంఠం దీర్ఘం తీస్తూ అడిగాడు "ఏమిటి అంతగా మీరు తీసుకున్న సామాజిక బాధ్యత...? మీరు తీసుకున్న బాధ్యతకి, ఆరోపణకి సంబంధం వుందా? అసలు మీరేం మాట్లాడుతున్నారో మీకు తెలుసా?"

నీలకంఠం గొంతులో ధ్వనించిన వ్యంగ్యానికి నవ్వులు వినిపించాయి.

"ఆర్డర్... ఆర్డర్" అని జడ్జి లక్ష్మీకాంత్‌తో అన్నాడు "చెప్పండి... మీరేం చెప్పదలిచారో?"

లక్ష్మీకాంత్ చెప్పసాగాడు. "నేనొక అనాథని. నాకు వూహ తెలిసినప్పట్నుండి అనాథ శరణాలయంలో పెరిగాను. ఒకసారి ఒక పెద్ద మనిషి మాశరణాలయానికి వచ్చారు. మమ్మల్నందర్నీ ఒక చోట చేర్చి, చదువు ప్రాముఖ్యత, అసలు ఎందుకు చదువుకోవాలో చెప్పి ఎవరికయినా అలా చదువుకోవాలని వుంటే తను చెప్పిస్తానన్నారు. ఆ పెద్దమనిషి ఎవరో కాదు, సదానందశర్మగారు... వాళ్ళ తండ్రి గారు" అన్నాడు. ఎదురుగా ఉన్న సదానందశర్మగారి కొడుకుల్ని చూపిస్తూ.

అక్కడున్న ఎవ్వరికి అర్థం కాలేదు. లక్ష్మీకాంత్ ఏం చెప్ప బోతున్నాడో అని.

లక్ష్మీకాంత్ కొనసాగించాడు. "నాకెందుకో ఆయన్ని చూస్తుంటే నడిచే దేవుడిలా కనిపించారు. నాకు సదానందశర్మ మాస్టారి మాటలు బాగా నచ్చాయి. నేను వెంటనే చెయ్యెత్తాను. నాకు చదువు మీదున్న జిజ్ఞాస ఆయనకి నచ్చి నన్ను మంచి స్కూల్లో చేర్పించారు. నేను చాలా శ్రద్ధగా చదివేవాడ్ని. మాస్టారు నన్ను చూడ్డానికి వారానికోసారి వచ్చేవారు. వచ్చినప్పుడల్లా నాకోసం ఏవేవో తెచ్చేవారు. దగ్గర కూర్చోబెట్టుకుని మంచి మంచి విషయాలు చెప్పేవారు. స్కూల్లో చదువుతున్నా వారానికోసారి ఆయనొచ్చి చెప్పే విషయాలపైనే ఆసక్తి చూపించేవాడ్ని.

రాను రాను ఆయన ప్రభావం నా మీద పడింది. ఆ స్ఫూర్తితోనే మన దేశం మీద మమకారంతో, భక్తితో ఆర్మీలో చేరాను. ఈ జీవితం ఒక రకంగా ఆయనిచ్చిందే"

అంతమంది జనం వున్నా చీమ చిటుక్కుమన్నా వినబడేంత నిశ్శబ్దం. అందరూ ఆసక్తిగా వినసాగారు.

"ఆర్మీలో చేరిన తర్వాత కూడా సదానందశర్మగారి దగ్గర్నుండి అప్పుడప్పుడూ ఉత్తరాలు వస్తుండేవి. నేను కూడా రాసేవాడ్ని.

మధ్యలో శలవుల్లో వచ్చి ఆయన్ని కలిసేవాడ్ని. తర్వాత కూడా ఆయన దగ్గర్నుండి వుత్తరాలు వచ్చేవి కానీ, ఆ చేతి రాతలో ఏదో తెలియని అసంతృప్తి ఆ వాక్యాల్లో అస్పష్టత కనిపించేది. నాకర్థమయ్యేది కాదు.

కొన్నాళ్ళకి ఆ వుత్తరాలు కూడా రావడం మానేశాయి. నేను తట్టుకోలేకపోయాను. ఎలాగైనా కలుద్దామనుకున్నాను గాని, ఈ లోపు బోర్డర్లో జరిగిన కాల్పుల్లో గాయం అవడంతో కొన్నాళ్ళు కోమాలో వుండిపోయాను."

కేసుతో ఏమాత్రం సంబంధంలేకుండా తన గతాన్ని చెప్పుకొస్తున్న లక్ష్మీకాంత్‌ని అందరూ కన్నార్పకుండా చూస్తున్నారు జడ్జితో సహా.

"ఆరు నెలల క్రితమే కోమాలోంచి బయట పడ్డాను. ఇక అక్కడ వుండబుద్ది కాక రిటైర్మెంట్ తీసుకున్నాను. కానీ... ఎక్కడికి వెళ్ళాలి? నేను అప్పుడూ అనాథనే. ఇప్పుడూ అనాథనే, నాకంటూ వేరే ప్రపంచం లేదు.

అప్పుడు గుర్తొచ్చారు సదానందశర్మగారు. బాగా పెద్దవారై వుంటారు. నా మిగిలిన జీవితం నా దేవుడికి

సేవ చేసుకుందామని వచ్చాను. ఆయల్ని కలిశాను. ఆయనింటి ప్రక్కనే అద్దెకు వున్నాను.''

వుద్వేగంగా చెప్పే లక్ష్మీకాంత్ మాటల్ని అందరూ వింటున్నారు.

''తీరా యిక్కడికి వచ్చిన తర్వాత చూస్తే, ఎంతో మందికి విద్యా దానంచేసి, మరెందరికో మార్గదర్శియైన మాష్టారు అందరూ వున్నా, నాలాగే ఒంటరే అని తెలిసింది. చాలా బాధేసింది. అదే అడిగితే 'నీకు తెలుసుగా లక్ష్మీ....? నాకు నలుగురు కొడుకులు పేరుకు మాత్రమే. నా భార్య పోయిన వెంటనే నన్ను కూడా మర్చి పోయారు'' అన్నారు మాష్టారు విషాదంగా.

''నా హృదయం కదలిపోయింది. మాష్టారిని ఆ స్థితిలో చూసి మాట్లాడలేక పోయాను.

ఆయన ఆవేదనగా 'ఇలా ఎన్నాళ్ళో వుండదు. మళ్ళీ వస్తారు. కాని యిప్పుడే కాదు. నేను కన్ను మూసిన తర్వాత. ఎందుకంటే యీ యిల్లు వాళ్ళ తాతగారిది. నేనెప్పుడు పోతానా అని ఆశగా ఎదురు చూస్తున్నారు.' అన్నారు.

సదానందశర్మగారు పోయారు. ఆయన చెప్పినట్టుగానే మాష్టారు మరణించిన వెంటనే వచ్చారు. కానీ, ఆయన కోసం కాదు. ఆస్తి కోసం'' అని ఆగాడు లక్ష్మీకాంత్.

''మీరు ఏదేదో మాట్లాడి ప్రక్కదారి పట్టిస్తున్నారు కేసుని.'' అసహనంగా అన్నాడు నీలకంఠం.

కోర్టు హాల్లో మళ్ళీ గుసగుసలు మొదలయ్యాయి.

జడ్జి అందర్ని నిశ్శబ్దంగా వుండమని చెప్పి ''ఆయన్ని మాట్లాడనివ్వండి'' అన్నాడు.

లక్ష్మీకాంత్ చెప్పసాగాడు ''వాళ్ళు వచ్చిన దగ్గర్నుంచి చూస్తున్నాను. కన్న తండ్రికి జరగాల్సిన కార్యక్రమాలు మాత్రం సరిగ్గా చెయ్యకుండా ఆస్తి గురించి ఒకటే గొడవ. ఒకరిమీదకొకరు ద్వేషాలతో ఆలయం లాంటి ఇంటిని యుద్ధ భూమిగా మార్చేశారు, ఎంతకీ ఒక పరిష్కారానికి రావట్లేదు. వాళ్ళు చేసే వృత్తి, ఉద్యోగాలు మర్చిపోయి ఏ మాత్రం బాధ్యత లేకుండా విధులు నిర్వహించకుండా అమూల్యమైన కాలాన్ని వృధా చేస్తున్నారు. మాష్టారు ఎంతో ఉదాత్తమైన మనిషి, వారు పోతే యీ లోకం బాధపడింది కానీ, వాళ్ళల్లో ఏ మాత్రం మచ్చుకి కూడా కనబడలేదు. ఆస్తికోసం ఘర్షణలు పడుతున్నారు గానీ, నా మీద దావా వెయ్యడానికి వచ్చేసరికి ఒకటయిపోయారు.'' అని చిన్నగా నవ్వాడు.

ధనుంజయరావు గట్టిగా అరిచాడు ''అది పూర్తిగా మా స్వంత విషయం.''

లాయరు నీలకంఠం అతన్ని వారించి, లక్ష్మీకాంత్‌తో అన్నాడు ''వారి స్వంత విషయాల్లో చొరబడే హక్కు మీకు లేదు. అయినా మీరెవరండీ?... ఏ హక్కుతో కల్పించుకుంటున్నారు?''

''నేనా... ఒక బాధ్యత గల మనిషిని. ఆర్మీలో వుండగా బోర్డర్‌లో వుండి దేశాన్ని కబళిద్దామని వచ్చే శత్రువుల్ని కట్టుదిట్టం చెయ్యడమే నా కర్తవ్యం. అదే విధంగా బ్రతికుండగానే తండ్రి ఎప్పుడు మరణిస్తాడోనని క్షణాలు లెక్కపెడుతూ తీరా పోయిన తర్వాత కూడా ఏమాత్రం ఐకమత్యం లేకుండా సొంత అన్నదమ్ములైవుండి కొట్టుకుంటూ వ్యవస్థని పాడు చేస్తున్న వీళ్ళని కూడా కట్టుదిట్టం చెయ్యాలనిపించింది. దేశ సరిహద్దుల్లో ఏం చేశానో.. యిక్కడా అదే చేశాను.''

అచేతనులై చూస్తూ అత్యంత శ్రద్ధగా వింటున్నారంతా.

ఆ వాతావరణాన్ని భగ్నం కలిగిస్తూ అన్నాడు నీలకంఠం వ్యంగ్యంగా ''మీకున్న మానవత్వానికి, దేశభక్తికి సదానందం మాష్టారి మీదున్న అపారమైన గౌరవానికి జోహార్లు. కానీ, మిష్టర్ లక్ష్మీకాంత్... సమాజంలో ఎంతో ఉన్నతమైన పొజిషన్‌లో వున్న నాక్లయింట్స్‌ని ఉగ్రవాదుల్లో ఒక వర్గంలాగా ఆత్మాహుతి దళం అని భయంకరమైన ఆరోపణ చేశారు. ఒక ఆర్మీ ఆఫీసరు అయివుండి అలాంటి అభియోగం చెయ్యకూడదని తెలీదా?''

లక్ష్మీకాంత్ జడ్జి వైపు తిరిగి ''తెలుసు సార్... ఆత్మాహుతి దళం అని ఎవర్ని అంటాం? వాళ్ళ డిమాండ్స్ కోసం కల్లోలం సృష్టించడానికి తాము ఆహుతి అయిపోతూ, తమతో పాటు చాలామంది ప్రాణాల్ని కూడా తీసేవాళ్ళనే ఆత్మాహుతిదళం అంటాం. కేవలం ఆస్తికోసం రక్తం పంచుకు పుట్టిన వాళ్ళన్న విషయం కూడా విస్మరించి తమని తాము మర్చిపోయి, సొంత వాళ్ళని రాక్షసంగా.... వీలయితే వాళ్ళని ఆస్తి కోసం చంపయినా సరే సాధించుకోవాలన్న వీరి దుర్మార్గ ప్రవర్తనని చూసి వీళ్ళు కూడా ఒక రకంగా ఆత్మాహుతి సభ్యులే అనిపించింది. అందుకే అలా రిపోర్టు యిచ్చాను.

నిర్ఘాంతపోయి తమ చేష్టలుడిగి చూస్తున్నారంతా.

నీలకంఠం వాక్ప్రవాహం ఆగిపోయింది. నోట మాట రానట్టు వుండిపోయాడు.

లక్ష్మీకాంత్ అన్నాడు ఆవేశంగా ''వీళ్ళే కాదు సార్. మానవ సంబంధాలని మర్చిపోయి, ఏళ్ళ తరబడి కోర్టుల చుట్టూ తిరుగుతూ, తరాలు మారిపోతున్నా ఒక నిర్ణయానికి రాక తమ అమూల్యమైన కాలాన్ని వృధా చేస్తూ, కక్షలు పెంచేసుకుని అవతల మనిషి చావు పరోక్షంగా కోరుకునే ప్రతి మనిషీ నా దృష్టిలో ఆత్మాహుతిదళంలోంచి వచ్చిన సభ్యుడే... ఒక మానవ బాంబే.''

కోర్టు హాల్లో వీక్షించడానికి వచ్చిన వాళ్ళల్లో కొంత మంది అది కోర్టని మర్చిపోయి చప్పట్లు కొట్టారు.

''ఆర్డర్... ఆర్డర్'' అన్నాడు జడ్జి.

లక్ష్మీకాంత్ అన్నాడు. ''నేను మాష్టారి కుటుంబం మీద చేసిన రిపోర్టు పెద్ద తప్పే, వాళ్ళని అల్లరి చేసిన మాట నిజమే. మాష్టారు ఎవ్వరూలేని, ఏమీకాని నన్ను యింతవాడ్ని చేశారు. అలాంటిది కన్న కొడుకులే ఆయన ఆశయాల కోసం కాక, ఆస్థికోసం కొట్టుకోవడం చూసి తట్టుకోలేకపోయాను. వాళ్ళు చేసింది తప్పు అని చెప్పడానికే యిదంతా చేశాను. చట్టాన్ని అకారణంగా వాడుకున్నందుకు నాకు శిక్ష పడుతుందని తెలుసు. నా కెలాంటి శిక్షపడినా పర్వాలేదు. చాలామందికి కళ్ళు తెరిపించేటట్టుగా వీళ్ళని మందలిస్తారని కోరుకుంటున్నాను సార్'' అని ముగించాడు.

నీలకంఠం గొంతు మూగబోయి మరి మాట్లాడలేక వెళ్ళి కుర్చీలో కూర్చున్నాడు. సదానందశర్మగారి నలుగురు కొడుకులకి ఎలా స్పందించాలో అర్థం కాలేదు. బిక్కచచ్చిపోయి హాల్లో వున్న అందరికేసి చూశారు.

లక్ష్మీకాంత్ మాటల్లోని నిజాయితీ, మానవతా ధోరణి చాలా సేపు ఎవర్నీ మాట్లాడనివ్వలేదు.

కూర్చున్న ప్రేక్షకులతో పాటు, మిగతా లాయర్ల ముఖాల్లో కూడా లక్ష్మీకాంత్ పట్ల హర్షం వ్యక్తం అవుతున్న భావాలు కనబడ్డాయి.

అన్నదమ్ములు నలుగురు తలతిప్పి తమ లాయరు నీలకంఠాన్ని చూశారు. తల పట్టుకూర్చున్నాడు నీలకంఠం. తర్వాత జడ్జివైపు దృష్టి సారించారు.

ఆయన జడ్జిమెంట్ రాయసాగాడు. లక్ష్మీకాంత్‌కి వ్యతిరేకంగా తీర్పు రాస్తూనే, మధ్య మధ్యలో తలెత్తి అతన్ని మెచ్చుకోలుగా చూడసాగాడు.

అప్పుడు తలలు వంచుకున్నారు సదానందశర్మగారి కొడుకులు చెప్పలేనంత సిగ్గుతో, ఎంతో పశ్చాత్తాపంతో.

*


కొమ్మూరి రవికిరణ్

9392104204, 9963835534


## తమిళ సినిమాలు చేయను...

తమిళ సినిమాలకు నయనతార గుడ్‌బై చెప్పేసింది. కోలీవుడ్ పోకడ తనకు నచ్చలేదంటూ అక్కడి వారి మీద విరుచుకుపడుతోంది. ఏ చిన్న సంఘటన జరిగినా నానా అల్లరీ చేసేస్తారని అంటోంది. శింబుతోనూ, ప్రభుదేవాతోను జతకట్టి తనని అవమానాలపాలు చేసారని వాపోతోంది. ప్రభుదేవాతో నటనపరంగానే తప్పించి, వ్యక్తిగతంగా ఎలాంటి సంబంధం తనకు లేదని స్పష్టం చేస్తోంది. అలాగే శింబుతో గతం ఓ పీడకలగా అభివర్ణించింది. తెలుగువారికి మంచి వ్యక్తిత్వం ఉందని పనిలో పనిగా కితాబు కూడా ఇచ్చేసింది. ఇక నుంచి టాలీవుడ్, బాలీవుడ్ మీదే దృష్టిపెడతాను తప్పించి మిగతా సినిమాల జోలికి వెళ్లనని తెగేసి చెపుతోంది.

